


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,29 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## మంత్రి సుభాష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన

# నూతన డీఎస్సీ టీచర్లు





**– ప్రత్యేకంగా అభినందించిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో డీఎస్సీలో ఉచిత శిక్షణ పొంది విజేతలై, టీచర్లుగా ఉద్యోగం పొందిన పలువురు ఉపాధ్యాయులు మంత్రి సుభాష్‌ను ఆదివారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులై న సంగతి తెలిసిందే. ఇటీవలే విజయవాడలో నియామక పత్రాలు అందుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందినపలువురు ఉపాధ్యాయులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ఇప్పించిన డీఎస్సీ కోచింగ్ ను సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి ఉద్యోగం సాధించామంటూ ఆనందం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ డీఎస్సీ విజయవంతంగా పూర్తి చేసిందని ఈ సందర్భంగా సీఎం

- తరువాయి 2లో..

## జీఎస్టీ సంస్కరణపై

# అవగాహన కల్పించాలి

**–రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ శిరీషదేవి**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణపై ప్రజల్లోవిస్తృత అవగాహన కల్పించాలని కూటమి శ్రేణులకు రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఈనెల 29 నుండి అక్టోబర్ 18 వరకు మీపరిధిలోని షాపులు, చిన్న పరిశ్రమలు,ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ సంస్కరణపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు మై టిడిపి యాప్‌లో పార్టీ కేంద్రం కార్యాలయానికి పంపాలన్నారు. రంపచోడవరం నియోజక వర్గం పరిధిలోని 11 మండలాల

- తరువాయి 2లో..

# సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడపై కేసు నమోదు




**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** గత 15 సంవత్సరాల క్రితం అన్నవరంలో పెళ్లి చేసుకుని సహజీవనం చేసి ప్రస్తుతం వేరే అమ్మాయి మోజులో పడి తనను కొడుతూ పూర్తిగా వదిలేసి మోసం చేశాడని ఫిర్యాదు చేస్తూ హుస్సేన్ పురం గ్రామానికి చెందిన ఉప్పల సీతారత్నం ఆదివారం రాత్రి సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా స్టేషన్ ఆఫీసర్ సిఐ కృష్ణమోహన్ కేసు వివరాలు అందిస్తూ హుస్సేన్ పురానికి చెందిన మహిళ ఉప్పల

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో

# ఆధ్యాత్మిక, సాంస్కృతిక,కళా,పర్యాటక రంగాలకు పెద్దపీట

**– విజయవాడ కనకదుర్గ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆధ్యాత్మిక,కళా, పర్యాటక,సాంస్కృతిక రంగాలకు పెద్దపీట వేస్తోం దని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. దసరా శరన్నవరాత్రులసందర్భంగా ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. అంతకుముందు ఆలయం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్‌కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. వేదమంత్రాలు, మేళతాళా లు నడుమ ఆలయంలోకి చేరుకున్న మంత్రి దుర్గేష్ దర్శనం చేసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో కీలకమైన మూలా నక్షత్రం రోజున ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంద న్నారు.దసరా శరన్నవరాత్రుల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని

- తరువాయి 2లో..



# రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శమవ్వాలి




**- కాకినాడ ఎంపీ తంగెళ్ల**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ స్టూడెంట్స్ (1978) చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో 9 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, గుండె మరియుప్రాంకియాసిస్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ఇద్దరు మహిళలకు మూడు నెలలకు సరిపడా మందులు మొత్తం అన్ని కలిపి రెండు లక్షల రూపాయల విలువైన చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందిం చారు. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల మాట్లాడుతూ దేశంలోని ఇటువంటి సేవాభావం కలిగిన పూర్వ విద్యార్థుల

- తరువాయి 2లో..

# మెగా డిఎస్‌సి-2025 - 'ఆదిత్య' ఉపాధ్యాయ విజయోత్సవ సభ








**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదివారం శ్రీనగర్‌లో గల ఆదిత్య అకాడమి నందు ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా॥ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన, గౌరవ అతిథిగా జి.నాగమణి, ఆర్.జె.డి.(కాకినాడ) విచ్చేయగా, ఆదిత్య కాలేజ్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ విభాగం నందు మెగా డిఎస్‌సి-2025 కోసం శిక్షణ పొంది ఉపాధ్యాయులుగా ఎంపికైన వందలాదిమంది అభ్యర్థులకు ఘనమైన సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు ఆదిత్య కాలేజ్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ విభాగం డైరెక్టర్ డి.ఎన్.గణేష్ మరియు ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ శేషారెడ్డి మాట్లాడుతూ తన సంస్థ నుండి ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటివారు ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్రంలో మంచిపేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్.జె.డి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరడమైనది. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థినీ-విద్యార్థులనందరినీ, అందుకు సహకరించిన అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించడం జరిగింది.

## రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శమవ్వాలి

మొదటిపేజి తరువాయి

ట్రస్ట్ ఉండదని వీరిని ఆదర్శంగా తీసుకుని అందరూ అవసరమైన వారికి సహాయం చేయాలని సూచించారు. ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన 8 ఏళ్లలో కోటి 50 లక్షల విలువైన వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఇందుకు సహకరించిన పూర్వ విద్యార్థులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ డివిఆర్ జగన్నాథరావు, సీమకుర్తి పాపారావు, వి.వి. రామచరణ్, రెడ్నం రమణమూర్తి, పి.అరుణ్ కుమార్, లలిత్ కుమార్ జైన్, బోడా ఆనంద్ కుమార్, వేదుల మధుసూదన్, ఆకుల సరళ తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడపై కేసు నమోదు

మొదటిపేజి తరువాయి

సీతారత్నం 15 సంవత్సరాల క్రితం అన్నవరంలో పెళ్లి చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అయితే ఇటీవల వరకు సహజీవనం చేసిన ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ప్రస్తుతంవేరే అమ్మాయితో మోజులో పడి తనను పూర్తిగావదిలేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా బాధితురాలుఉప్పల సీతారత్నం స్టేషన్ బయట మాట్లాడుతూ పదిరోజులు క్రితం ఈ విషయమే తానుఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబును అడగగా తనను బాగా కొట్టినట్లు ఆమె తెలిపింది. ఎట్టకేలకు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు పేర్కొంది. ఈమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కృష్ణమోహన్ తెలిపారు. దీనిపై ఎంపీపీ బొబ్బరాడ సత్తి బాబు వివరణ ఇస్తూ తనను రాజకీయంగా దెబ్బతీయటానికి కేసులు పెట్టినట్లు పేర్కొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా డిజిటల్ బుక్ ప్రారంభం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : నియోజకవర్గం జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మో హన్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డిజిటల్ బుక్ కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా స్థాయి అలాగే నియోజకవర్గ స్థాయి, మండల స్థాయిలో కూడా ఈ డిజిటల్ బుక్ ప్రారంభించే కార్యక్రమాన్ని చేపట్టమని ఆదేశించిన కారణంగా జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన ప్రియతమ నాయకులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం నియోజకవర్గ నాయకులు సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల అనుబంధ కమిటీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో దసరా సంబరాలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీకి చెందిన ఫార్మసీ కళాశాల విద్యార్థులు దసరా పండుగ సందర్భంగా నిర్వహి ంచిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ పలు రకాల కార్యక్రమాలు నృత్యాలు విశేషంగా అలరించాయి. విద్యార్థులు సిబ్బంది సంప్రదాయ వేషధారణతో దుర్గా మండపం ఏర్పరచి పూజాకార్యక్రమాలు నిర్వహించి పలు రకాల పిండివంటలతో ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం.శ్రీనివాస రెడ్డి, ఫార్మసీ డీన్‌డా.డి.సతీష్ కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అదిత్య యూనివర్సిటీ ఫోరెన్సిక్ మేగజైన్ - "ఫోరెన్సిక్స్" సంచిక విడుదల



గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీకి చెందిన ఫోరెన్సిక్ కళాశాల భారత దేశపు మొట్టమొదటి ద్వైమాసిక ఫోరెన్సిక్ సైన్స్ మేగజైన్ అయిన 'ఫోరెన్సిక్స్' యొక్క మొదటి సంచికను పెద్దాపురంలోని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి. యస్ .పి), డి శ్రీ హరి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా అదిత్య యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్ స్కూల్స్ ఆఫ్ సైన్సెస్, అసోసియేట్ డీన్, మరియు మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ విలాస్ అనిల్ చవాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, పి.వి. నాగేశ్వర రావు, మరియు బి. ఉదయ్ నాథ్ పాల్గొన్నారు. ఆదిత్య యూనివర్సిటీ ఆఫ్ ఫోరెన్సిక్ అండ్ సైబర్ సెక్యూరిటీ, సూరంపాలెం వారు ప్రచురించిన ఈ మేగజైన్‌లో డీఎన్ఏ ఫోరెన్సిక్స్, డీప్‌ఫేక్ ఆడియో & వీడియో, సైబర్ క్రైమ్ వంటి అనేక విభాగాలకు సంబంధించిన అధునాతన పరిశోధనలతోపాటు, విద్యార్థులు మరియు పరిశోధకుల రచనలు చోటు చేసుకున్నాయి.

## మంత్రి సుభాష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన డీఎస్సీ టీచర్లు

మొదటిపేజి తరువాయి

చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్,మంత్రి సుభాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగులు, నిరుపేదలు, మహిళల పట్ల మంత్రి సుభాష్ చూపిస్తున్న ఆదరణ, దయ, కరుణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రస్తుతించారు. నూతన ఉద్యోగం ద్వారా సమాజానికి, విద్యా లోకానికి తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఉచిత డీఎస్సీ శిక్షణ ద్వారా జిల్లాలో 5,15,16,41,51,124,142,146,271 ర్యాంకులతో పాటు సుమారు 20కి పైగా ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఉద్యోగం పొందిన వారందరినీ మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, దుస్సాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో శిక్షణ నిపుణులు కునుకు సుబ్రమణ్యం,గరగ విజయలక్ష్మి (శిక్షణ సంస్థ డైరెక్టర్), ఎస్‌కేపిపి ఛైర్మన్ సలాది నాయుడు మాస్టర్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## జీఎస్టీ సంస్కరణపై అవగాహన కల్పించాలి

మొదటిపేజి తరువాయి

పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీ,యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు, ఇటీవల నామినేటెడ్ పదవులు పొందినవారుఈ కార్యక్రమాల్లో విధిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. **పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి..** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత త్వరగా స్వస్థత పొందాలని ఎమ్మెల్యే శిరీషదేవి అన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరంతో బాధపడుతున్న విషయంపై ఆదివారం ఆమె స్పందిస్తూ జ్వరంతో బాధ పడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండిత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన చిత్ర పరిశ్రమలోసామాజిక సమీకరణల నేపథ్యంలో రాష్ట్రాభివృద్దే ప్రధాన ద్యేయంగా ముందుకుసాగే ఆదర్శ వంతమైన వ్యక్తి అని ఇలాంటి నాయకుని సూచనలు, సలహాలు చాలా అవసరం అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### కూటమి ప్రభుత్వంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక,కళా,పర్యాటక రంగాలకు పెద్దపీట

మొదటిపేజి తరువాయి

ప్రశంసించారు. అదేవిధంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌కి రాష్ట్ర పర్యాటకశాఖ తోడ్పాటు అందించిందని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతుందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లు దసరా ఉత్సవాలు అంటే ఇకపై మైసూర్ కాదు విజయవాడ గుర్తొచ్చేలా ఓవైపువిజయవాడ ఉత్సవ్‌మరోవైపుదసరా శరన్నవ రాత్రులు అద్భుతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహ కులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల్లో దర్శనాల విషయంలో సామాన్యులకు పెద్దపీట వేయడం మంచి విషయం అన్నారు. గడిచిన ఐదేళ్లలోని ప్రభుత్వం టూరిజం రంగంలో ఎలాంటి అవార్డులు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం గత ఏడాది,ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా అవార్డులు అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఓవైపు టూరిజం రంగాన్ని అభివృద్ధి చేస్తూనే మరోవైపు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థలు,వ్యక్తులకు అవార్డులు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. పీపీపీ విధానంలో పర్యాటక రంగంలో సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అంటూ పడిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్వరంతో బాధపడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకెళ్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధులపై మహిళలకు అవగాహన





**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధులపై మహిళలకు అవగాహన ఉండాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద జీ మహారాజ్ అన్నారు. రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల సిరిగిందలపాడు (రంపచోడవరం), కాకినాడ రంగారాయ వైద్యకళాశాల బహుళ విభాగాల పరిశోధన కేంద్రం, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వస్త్ నారీ, స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం శివారు సిరిగిందలపాడు రామకృష్ణ మిషన్ ఆసుపత్రిలో ఆదివారం, వైద్యశిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద జీ మహారాజ్ తెలియజేసారు. ఈ వైద్యశిబిరంలో సుమారు 150 మంది మహిళలకు డాక్టర్ ఆర్.రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ %డ% హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ రంగరాయ వైద్య కళాశాల కాకినాడ వారిచే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఇతర క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలు సుమారు 150 మంది మహిళకు రొమ్ము స్వీయ పరీక్ష విధానం గురించి డాక్టర్ ఎ.కావ్య, డాక్టర్ సి హెచ్.సునంద, డాక్టర్ ఆశాపావని, డాక్టర్ ఎస్.సుకన్య, డాక్టర్ త్వేషాపాండా తెలియచేసారు. డాక్టర్ కుశరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ 9మందికి సూది పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణాకర్, డాక్టర్ వినోద్ కుమార్ గణేశన్, డాక్టర్ టి. రాజేష్, రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కో ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలియచేసారు.

## మొబైల్ చోరీ కేసును చేధించిన పోలీసులు



**సామార్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోటలో దౌర్జన్యంగా మొబైల్ చోరీకి పాల్పడిన ముద్దాయిని 12 గంటల్లోపుగా అరెస్టు చేసినట్లు సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ తెలిపారు. సామర్లకోటకు చెందిన దాడి శివాజీ పద్మా దంపతులు భీమేశ్వర స్వామి ఆలయానికి వెళుతుండగా ఒక వ్యక్తి అడ్డగించి, భయపెట్టి మొబైల్ చోరీ పాల్పడినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కేసును దర్యాప్తు చేసి సాయంత్రం సామర్లకోట ఐదు తూములు వద్ద మేకల రాము అనే ముద్దాయిని అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ తెలిపారు

# సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుండాలని తమ వంతు కృషి చేస్తున్నట్లు సామాజికవేత్త వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ వేగేశ్న ప్రసాద్ రాజు అన్నారు. ప్రతి సంవత్సరం పారిశుద్ధ్య కార్మికులకు విద్యార్థులు చదువు నిమిత్తం తమ వంతుగా ఎంతో కొంత చేయూతనిస్తున్నారు. ఆదివారం నంబూరి నాగసాయి మేఘన 5 వేలు; ఆలపాటి వెంకటేశ్వర్లు 5 వేలు; వేగేశ్న ప్రభాస్ 10 వేలు; ఇందుకూరి శ్యాంసన్ 5 వేలు; మానేపల్లి భవాని 5 వేలు; పాము గౌతమి 5 వేలు; దాట్ల దేవి 5 వేలు; పారిశుద్ధ్య కార్మికులకు 10 వేలు మొత్తం 50 వేలు పేద విద్యార్థులకు పారిశుద్ధ్య కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు.



## సంతోషిమాత ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సూర్యారావుపేట భారతమాత సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి పుప్పాల నరసింహారావు రత్న ప్రింటింగ్ ప్రెస్ అధినేత కోశాధికారి చోడవరపు వీరప్రసాద్ లు తెలిపారు. తొలిరోజు నుండి విశేషమైన కార్యక్రమాలు నిర్వహించడమే కాక మహిళలందరి చేత సామూహిక కుంకుమ పూజలు అమ్మవారికి విశేష అలంకరణలు ఆలయ అర్చకులు మంద ముత్యాల మురళీ శర్మ ఆధ్వర్యంలో జరుగుతోంది. ప్రతిరోజు విశేషమైన అలంకరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ విశేష ప్రసాద వితరణ కూడా చేస్తున్నామన్నారు. అధ్యక్షులు మరడ బాలాజీ, ఉపాధ్యక్షులు కిషన్ గోపాల్ తివారి, కార్యదర్శి జానీ సాయి ప్రసాద్ యాదవ్, సంయుక్త కార్యదర్శి చుక్క అప్పలరాజుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారని చెప్పారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతార రూపంలో అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా సోమవారం సామూహిక సరస్వతీ పూజలను పిల్లలుచే నిర్వహించేది ఏర్పాటు చేశామని తెలిపారు. విజయదశమినాడు చండీ పారాయణతో పాటు అమ్మవారి నామ జప కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. నాలుగో తారీఖున నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, భక్తులందరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలిసిందిగా ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## కోటపాత్రుల పేటలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని సామర్లకోట పట్టణ పరిధి పాత్రుల వీధిలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి చీర సారే సమర్పించే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని పుర వీధులలో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ బారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారికి పసుపు, కుంకుమ పువ్వులు, గాజులు,వివిధ రకాల పిండి వంటలు, చీర సారేను సమర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి అయ్యారక విభాగ అధ్యక్షులు ఆవాల లక్ష్మి నారాయణ,తదితర ఆలయ కమిటీ నాయకులు,భవాని భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాత్రల వీధిలో సుమారు 25 సంవత్సరాల నుంచి అమ్మవారి కి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సంవత్సరం అమ్మవారికి చీర సారే సమర్పించే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఉద్యోగ మేళాలో 60 మంది ఎంపిక

- నియామక పత్రాలు అందజేసిన కంపెనీల ప్రతినిధులు



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారం వారం జాబ్ మేళాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలో గత రెండు రోజులుగా ఉపాధి కార్యాలయంలో జరిగిన ఉద్యోగ మేళాలో పలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 60 మంది ఎంపికయ్యారు. రెసొల్యూట్ స్టార్ 47, రేడియంట్ ఎలక్ట్రానిక్స్ 07, వెం టెక్నాలజీస్ 04, ఎలక్ట్రిక్ సర్క్యూట్ సిస్టం 02 వెరసి మొత్తం 60 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్ (తుక్కుగూడ, మేడ్చల్) లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 60 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి పౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# వాడపల్లి ఆలయ సిబ్బందికి ఈపిఎఫ్, రూ.20 లక్షల ఆరోగ్య భీమా





- ఎమ్మెల్యే బండారు
- హర్షతిరేకాలు వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు
- బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఈపీఎఫ్ తో పాటు 20 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రకటించారు. ఆదివారం వాడపల్లి ఆలయంలో అభివృద్ధి పనులపై సమీక్షించిన అనంతరం ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈపీఎఫ్ 20 లక్షలు భీమ గురించి ప్రకటించడంతో సిబ్బంది హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఎంప్లాయిమెంట్ ప్రావిడెంట్ ఫండ్ కి 12 శాతం దేవస్థానం భరిస్తుందని, ఉద్యోగుల జీతం నుండి 13 శాతం తీసుకుంటారని తెలిపారు.అలాగే ఉద్యోగుల మరియు వారి కుటుంబ సభ్యులకు 20 లక్షల ఆరోగ్య బీమాను కూడా వర్తింప చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో దేవస్థానం ఉద్యోగుల జీవితాల్లో ముందుగానే దసరా పండుగ నెలకొందని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు, ఇటీవల ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్)కు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల చక్రధరరావుకు ఉద్యోగుల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దేవస్థానం ఉద్యోగులంతా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నూతన ఛైర్మెన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావులను గజమాలతో ఘనంగా సత్కరించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన శుభపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శనివారాల దేవుడిగా, భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా వాడపల్లిలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని, ఇందు కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులలో భాగంగా నూతన రోడ్ల వెడల్పు పనులు, వకుళామాత అన్నదాన భవన నిర్మాణ పనులు, నూతన పార్కింగ్ ప్రదేశం, ఆలయం వద్ద ఏటిగట్టు నుండి జొన్నాడ బ్రిడ్జి వరకు రోడ్డు వేయుట, నూతన పార్కింగ్ నుండి దుర్గా గుడి వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు.



# రాష్టస్థాయి పోటీలకు ఎంపికైన 'మహర్షి' విద్యార్థులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 26న జరిగిన ఎంపిక పోటీల్లో ఆత్రేయపురం మహర్షి విద్యా నికేతన్‌కు చెందిన గాజులు సాయి గణేష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్; పెన్మత్స జస్వంత్ వర్మ, రిషిత్ నాగేంద్రవర్మలు నెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని మహర్షి విద్యానికేతన్ డైరెక్టర్ నడింపల్లి వెంకట రామరాజు, వ్యాయాను ఉపాధ్యాయుడు ఎం.నాగరాజు తెలిపారు. వచ్చేనెలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



# జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

– ఎటపాకలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై ప్రచారం



ఎటపాక, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆదివారం నాడు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై స్వయం సహాయక సంఘాలకు, షాప్‌ల యజమానులకు అవగాహన కల్పించడం కోసం స్థానిక డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముప్వా శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను, తద్వారా ప్రజలకు చేకూరే లాభాల గురించి వివరించారు. షాపు యజమానులు కూడా జీఎస్టీ తగ్గిన మేర కొనుగోలుదారులకు లబ్ధి చేకూరేలా వస్తువులు సరఫరా చేయాలని, అలాగే షాపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 25 నుండి అక్టోబర్ 19 వరకు "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, మండల ఐటీడీపీ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, యూనిట్ ఇంచార్జ్ పాలడుగు నవీన్, బూత్ ఇన్చార్జి పాటి దామోదర్ రావు, పంచాయతీ కార్యదర్శి ధనశేఖర్, సచివాలయ సిబ్బంది పలకాల శ్రీకాంత్, కంగాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎటపాక పోలీస్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం నుంచి ఎటపాక గ్రామం వెళ్తున్న ఆటోను ఏపీ 07సి జె 9667నంబర్ గల జమయిల్ ట్రాక్టర్ ఢీ కొనగా ఆటోలో ప్రయాణం చేస్తున్న కంపాటి ప్రభాకర్ అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఎటపాక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ సభ్యులుగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2025 సెప్టెంబర్ 28 ముంబై నేడు జరిగిన బీసీసీఐ 94వ వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ కమిటీ దేశవ్యాప్తంగా క్రికెట్ మౌలిక వసతుల రూపకల్పన, అభివృద్ధి, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. స్టేడియంల నిర్మాణం, ఆధునికీకరణ, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, పిచ్‌లు మరియు మైదానాల నాణ్యత, నిధుల కేటాయింపు, ప్రాజెక్టుల పర్యవేక్షణ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల సాధన వంటి బాధ్యతలు ఈ కమిటీ పరిధిలోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ నుండి ఇలాంటి ప్రతిష్టాత్మక కమిటీలో సభ్యునిగా ఎన్నిక కావడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణంగా మారింది. అభిమానులు, క్రీడాభిమానులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ నియామకం వల్ల రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది. కొత్త స్టేడియంల నిర్మాణం, ఉన్న మైదానాల ఆధునికీకరణ, శిక్షణా సదుపాయాల ఏర్పాటు, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఆతిథ్యమివ్వగల వేదికల అభివృద్ధి వంటి అవకాశాలు ఆంధ్రప్రదేశ్‌లో మరింతగా పెరగనున్నాయి. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, యువనేత నారా లోకేష్ ప్రోత్సాహంతో పాటు, ప్రధానమంత్రి, ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వేగంగా పురోగతి సాధిస్తోంది. ఈ సందర్భంలో సతీష్ బాబు బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీలో సభ్యత్వం పొందడం రాష్ట్ర ప్రతిష్ఠను పెంచడమే కాకుండా, క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అవకాశాలను తెరుస్తుందని విశ్వసించవచ్చు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులు కనికిరెడ్డిని అభినందించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం సిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు జగ్గిరెడ్డి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఇప్పటివరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఉన్న కర్రి నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా పోతంశెట్టి కనికిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జగ్గిరెడ్డి కనికిరెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించి మరియు కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్తాన్ని ఒకటి చేసి అమ్మవారి అర్చన చేయాలి

- శ్రీ పరిపూర్ణానంద స్వామి
- ఏడో రోజు ఘనంగా 100 కోట్ల కుంకుమార్చన



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** పవిత్రమైన శరన్నవరాత్రుల్లో ఏడవ రోజు పురస్కరించుకుని మహిమాన్వితమైన మహాశక్తి యాగం 100కోట్ల కుంకుమార్చనలో మన సమస్తాన్ని ఒకటి చేసి అమ్మవారి అర్చనలో పాల్గొనాలని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న "మహాశక్తి యాగం" కార్యక్రమం ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి.ఏడో రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ వారాహి దేవిగా అలంకరించారు. వారాహీ, కీలక స్తోత్ర హెూమంలను వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు మాట్లాడుతూ మన ద్వారా ఇన్ని కోట్ల కుంకుమార్చనలు అందుకొని ఒక మహాశక్తిగా ఉండి అందరినీ కాపాడడానికి అమ్మవారికి ఆ మహాశక్తి ద్వీపాన్ని ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. మహాశక్తి ద్వీపంలో అమ్మవారికి చుట్టూ ఎనిమిది శక్తులు ఉంటాయి.

అందులో చండీ, భైరవి, మాతంగి, వారాహి, బగళాముఖి, ప్రత్యంగిరా అనే శక్తులు అమ్మవారి చుట్టూ ఉంటాయన్నారు. ప్రాంగణంలో భారతదేశంలో అడవుల్లో దొరికే వన మూలికల వృక్షాలు తీసుకొచ్చి అమ్మవారి చుట్టూ వేస్తామన్నారు. అందరూ కూర్చుని హాయిగా పారాయణం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.ఒక సంకల్పం అనుకుని దానిని మనసులో తలుచుకుని అనుకుంటే తప్పకుండా సాధ్యమవుతుందని స్వామి వారు అన్నారు. 1000 కోట్ల కుంకుమార్చన లక్ష్యంగా 100 కోట్ల కుంకుమార్చన కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ఎందరో కృషి చేస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్వామి వారు తెలిపారు. మారుమూల ప్రాంతాల నుంచి సైతం ఒక్కరోజైనా దీక్షా వస్త్రం ధరించి కుంకుమార్చన చేసుకుని అక్కడ ప్రసాదం తీసుకోవాలనే లోపల ప్రేరణ కల్పిస్తున్న అమ్మవారికి,అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో ఒక మాటకి కట్టుబడి, ఒక దీక్ష ఒక తపస్సులా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాల విషయంలో కాంప్రమైజ్ అవ్వకుండా, క్వాలిటీతో ఒక విధానాన్ని అవలంబిస్తూ అందరికీ అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి, ట్రస్ట్ బోర్డు సభ్యుల కృషి అమోఘం అన్నారు. కుంకుమార్చన కార్యక్రమం దిగ్విజయంగా సాగడానికి అధికార యంత్రాంగం ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పోలీసు శాఖ సిబ్బంది ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు.

ఆదివారం యాగంలో విశేషంగా భాగస్వామి అయిన కోయంబత్తూర్ వాస్తవ్యులు దయానంద స్వామీజీ ప్రియ శిష్యులు జయశ్రీ, శాంతారామ, తిలకరాజు వారి ఈ కుటుంబ సభ్యులకు స్వయంగా స్వామీజీ చేతుల మీదుగా మహాశక్తి యంత్రాన్ని అందించారు. ఈ సంవత్సరం ఎలాగైనా నేరుగా పాల్గోవాలని భావించి ఆస్ట్రేలియా నుండి వచ్చి యాగంలో విశేషంగా భాగస్వామి అయిన వెంకటగోపికృష్ణ, జోనా దంపతులకు, బెంగళూరు నుండి వచ్చిన లక్ష్మీ పార్వతి, జై కిషోర్ లకు, భక్తితో వెలిగించే పవిత్ర దీపం శ్రీమాన్ సన్నిధిరాజు దత్తాత్రేయ శర్మ, వారి కుటుంబ సభ్యులకు మహాశక్తి యంత్రాన్ని అందించారు. గుంటూరు నుండి వచ్చిన వలివేటి సుభావతి గత సంవత్సరం ఇక్కడికి వచ్చారు. అమ్మవారి మీద ఒక పాట పాడారు. అమ్మవారి సేవ ప్రారంభించిన తర్వాత ఆ అమ్మకి కి కూడా ప్రెసిడెంట్ అవార్డు కూడా లభించిందని ఆవిడ చాలా ఆనందంగా వ్యక్తం చేశారు. ఆమెకు కూడా మహాశక్తి యంత్రం స్వామి చేతుల మీదగా అందించారు.

హెూమాది కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొనాలి అనుకునేవారు శ్రీపీఠం కార్యాలయాన్ని గాని డిస్ప్లే మీద కనిపిస్తున్న ఫోన్ నెంబర్లు గాని సంప్రదించి వారి వారి గోత్ర నామాలతో విశేషమైన వారాహి హెూమంలో కూడా భాగస్వామి అవ్వచ్చు అని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం ఆరున్నర గంటలకు ఇదే ప్రాంగణంలో వేలాది మంది విద్యార్థులచే సామూహికంగా త్రికోటి మహాసరస్వతి పూజ కార్యక్రమం జరుగుతోందన్నారు. సరస్వతి పూజ అయిన అనంతరం యధావిధిగా కుంకుమార్చన కూడా జరుగుతోంది. సోమవారం సాయంత్రం జరిగే సరస్వతీ హెూమానికి కూడా విద్యార్థుల పేరిట గోత్రనామాలతో హెూమాది కార్యక్రమాలు ఉంటాయి. మహాశక్తి యాగంలో విశేషంగా భాగస్వామిలై ఈ మహాశక్తి యంత్రాన్ని కైవసం చేసుకునే వారు వివరాల కోసం శ్రీపీఠం కార్యాలయాన్ని సంప్రదించాలని పీఠం నిర్వాహకులు తెలిపారు.

# రంపచోడవరం ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఆదివాసీ జిల్లాగా ప్రకటించాలని ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తదితరులు డిమాండ్ చేశారు. రంపచోడవరం, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని సబ్ ప్లాన్ ప్రాంతాలన్నిటిని కలిపి రంపచోడవరం కేంద్రంగా ఆదివాసీ జిల్లా ప్రకటించాలని కోరారు. ఏ పీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్‌టి యు, పిడిఎస్‌యు (వి), పిఓడబ్ల్యు (ఎస్), ఏసిఎఫ్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రంపచోడవరం లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై, పత్రాలుపై ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తొలి సంతకం చేసి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు అక్కడ నుండి సంతలో తిరిగారు.అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆదివాసీ ప్రజలతో సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం జిల్లాలు విభజనలో ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌ను ఒక జిల్లా యూనిట్‌గా తీసుకుని, అరకు పార్లమెంట్ లో కొన్ని ఆదివాసీ ప్రాంతాలను కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేశారు. అయితే ఎటపాక, చింతూరు, కూనవరం, విఆర్ పురం మండలాల నుండి దినమంతా ప్రయాణించినా జిల్లా కేంద్రమైన పాడేరుకు చేరలేని పరిస్థితి ఉందని, అందువల్ల ప్రజలకు పరిపాలన చేరువ చేయడం కష్టమవుతుందన్నారు. కనుక దీనిని విడదీసి రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేయాలని ఎప్పటినుంచో అందరూ డిమాండ్ చేస్తూ వస్తున్నారన్నారు. ఆదివాసీ ప్రాంత ప్రజాభిప్రాయం మేరకు రంపచోడవరం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. చింతూరు మొదలుకొని ఆదివాసీ ప్రాంత మండల కేంద్రాలలో, గ్రామాలలో పర్యటించి, సంతకాల సేకరణ



చేసి గవర్నర్‌కు విన్నవిస్తామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాల పునర్ విభజన మీద మంత్రులతో ఒక సబ్ కమిటీని నియమించింది కనుక ఈ సందర్భంగానైనా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలలోని రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాల లోని అన్ని ఆదివాసీ మండలాలను కలిపి ఒక ప్రత్యేక జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని సబ్ ప్లాన్ ఏరియాలో గ్రామాలను ప్రత్యేక జిల్లాలో విలీనం చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు మీదుగా రాకపోకలు ఏర్పడినందున రెండు ప్రాంతాల ఆదివాసులను ఒకే జిల్లాలో సమీకరించడం సులభం అవుతుందన్నారు. ఆదివాసీ సంక్షేమ చట్టాలన్నీ అమలు కోసం కృషి చేయడానికి వీలు కలుగుతుందన్నారు. పరిపాలన సౌలభ్యం, ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్‌సిఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి.రమేష్, ఏఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్ యు (వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి కన్వీనర్) డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, భాను తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శనానికి పోటెత్తిన భక్తులు







శ్రీ శివరామ బాలభక్త భజన సంఘం అధ్యక్షులు ప్రసాదరావును సన్మానించిన అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు శ్రీ అమ్మవారు శ్రీశ్రీ మహాఛండీ దేవిగా దర్శనమించ్చారు. అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన, పంచామృతాభిషేకం, పార్థివేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, భవానీలకు దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏడవ రోజు పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, పచ్చిపాల ప్రసాదరావు బృందం, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పచ్చిపాల ప్రసాదరావు బృందాన్ని శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, సంఘం ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరి, మావిరెడ్డి నెహ్రూ, కవిశేఖర నీలం శ్రీను, పిల్లా పెదకాపు, డైరెక్టర్ గుర్రం అప్పన్నదొర, వీరబాబు, సత్తిబాబు, భజన సమాజం సభ్యులు పోతిరెడ్డి బుజ్జి, నాయుడు చంటిబాబు, కోన లోవరాజు, మజ్జి వీరబాబు, అడబాల నాగేశ్వరరావు, మిరియాల పాండవులు, ఇంటి రాజు, కుంచె అచ్చారావు, కుంచె రాజు, దువ్వా అచ్చారావు (వాసుదేవ), కూనపురెడ్డి ప్రభాకరరావు, బళ్ళ నాగభూషణం, భక్తులు, తదితరులు ఉన్నారు. అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## శ్రీ మహాఛండీ దేవిగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం

శక్తిస్వరూపిణి - నమోస్తుతే



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. శనివారం ఆరవ రోజు శ్రీ అమ్మవారు శ్రీశ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమించ్చారు. అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన, పంచామృతాభిషేకం, పార్థివేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. ఆదివారం 7వ రోజు అమ్మవారు శ్రీ మహా ఛండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దీనిలో భాగంగా భవానీలకు, భక్తులకు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దేవస్థాన మండపంలో కుంకుమ పూజలులో భారీ సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# రావులపాలెం అభివృద్ధికి కృషి చేయాలి



– చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
– జీఎస్టీ 2.0తో పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం అభివృద్ధికి చాంబర్ ఆఫ్ కామర్స్ విశేష కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆదివారం రావులపాలెం సిఆర్‌సి ఫంక్షన్ హాల్ నందు జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా పోతంశెట్టి కనికిరెడ్డి చేత ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ అనే కమిటీ ఒక వ్యక్తికో, ఒక కులానికో,ఒక మతానికో సంబంధించినది కాదని, అందరు కలసికట్టుగా ఏర్పాటు చేసుకున్న సంఘమన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వానికి,వినియోగ దారులకి వారధిలా ఉండేలా ఏర్పాటు చేసుకున్న సంఘం అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం గ్రామ అభివృద్ధికి, ప్రజలకు చేదోడు వాదోడుగా సభ్యులు ఉండాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. దసరా కానుకగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేశారు.స్లాబుల తగ్గుదల వ్యాపార వర్గాలకు, సామాన్యులకు మేలు చేసే విధంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి అభివృద్ధి కొరకే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. జీఎస్టీ స్లాబుల తగ్గుదలతో ప్రతి కుటుంబానికి 15 వేల వరకు ఆదా అవుతుందని, వ్యాపారులకు అమ్మకాలు పెరిగి వ్యాపారాభివృద్ధి అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం 83 రకాల వస్తువులపై జీఎస్టి తగ్గింపు జరగడం చాలా ఆనందకరమైన అంశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బి.సి కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, టి.రామకృష్ణారెడ్డి, చిన్నం శ్రీనివాస్ రెడ్డి, సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ- ఆర్డీఓ శ్రీరమణి



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదులపరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

## శ్రీ సాయి మాధవి విద్యార్థుల జయభేరి



అనపర్తి, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయిమాధవి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలియజేసారు. బియస్సీ (కంప్యూటర్ సైన్స్) విభాగంలో సత్తి అమృత శ్రీవల్లి 9.23, కె. మహిమ కుమారి 8.92, యస్. లక్ష్మీ ఈశ్వరి 8.9, పి.శ్రీదేవి కీర్తన 8.9, డి.మౌనిక వీర వైష్ణవి 8.5, బియస్సీ (జూవాలజీ) విభాగంలో వి. తనూజా శ్రీలక్ష్మి 8.77, ఎం. వెంకట దుర్గ 8.57, మరియు బికాం విభాగంలో వి. భువన 8.73, ఎం. సిరి 8.65తో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సి పాల్ తేతలి రామభద్రారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా యునివర్శిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధిం చిన విద్యారు లను ఎం.ఎన్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమ లో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవీలత, శ్రీసాయి మాధవి డిగ్రీ కాలేజ్ మల్లంపూడి ప్రిన్సిపాల్ ఎన్.నవీన్, ఎం.ఎన్. ఆర్.జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి,శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయ కనక దుర్గ అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు



గండేపల్లి, మేజర్ న్యూస్ : మల్లేపల్లి కొత్తూరులో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ కనక దుర్గ అమ్మ వారి ఆలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గ్రామ పురోహితులు చింతా అరుణ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.దేవి నవరాత్రుల్లో భాగంగా త్రిపుర భైరవి అమ్మవారి అలంకరణలో ఉన్న అమ్మ వారికి నరవ శ్రీనివాస్ దంపతులు, దేగల శ్రీనివాస్ దంపతులు పీటల మీద కూర్చుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన



కాకినాడ, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న పద్ధతుల్లో పారదర్శకతను పెంపొందిస్తుందని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సమాచార హక్కు చట్టం దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2015 సెప్టెంబరు 28 నుండి అంతర్జాతీయ సమాచార హక్కు దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మన భారతదేశంలో 2005 అక్టోబర్ 12 నుండి ఈ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు.

ఈ చట్టం ద్వారా ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఏ ప్రభుత్వ యంత్రాంగం నుండైనా సమాచారాన్ని సేకరించే హక్కు ఈ చట్టం ద్వారా కల్పించబడిందన్నారు. ప్రభుత్వ శాఖల నుండి పత్రాలు, రికార్డులు, తనిఖీ చేయడం, వాటి నకల్లు తీసుకోవడం ,ధ్రువీకరణ పత్రాలు పొందే అధికారం ఈ చట్టం ద్వారా లభించిందని రామం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు, పి. ధర్మచంద్రరాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భోజనం నిర్వహణ కోసం ముందుకు వచ్చిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్

– షెడ్లు నిర్మాణానికి స్థల పరిచినల చేసిన జ్యోతుల నవీన్



**గండేపల్లి,మేజర్‌న్యూస్:** జెడ్ రాగంపేట పంచాయితీ రాజమండ్రి రోడ్‌లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్)కు పేషెంట్లతో పాటు వచ్చే సహాయకులకు ఉచిత భోజనం కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. అందులో భాగంగా షెడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొందరలోనే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రికి పేషెంట్లతోపాటు వచ్చే సహాయకులకు ఉచిత భోజనం తొందర్లో ప్రారంభిస్తామని ఈ కార్యక్రమానికి షెడ్డు నిర్మాణం చేసి ఇక్కడికి వచ్చే రోగులకు సంబంధించిన సహాయకులకు ఉచితంగా భోజనం పెట్టాలని ఆలోచనతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని తొందరలోనే ఈ ఉచిత భోజనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, కిర్లంపూడి మండలం టిడిపి నాయకులు తూము కుమార్, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ వినుషా తదితరులు పాల్గొన్నారు.

## అందులకు విద్య గొప్పతనం చాటి చెప్పిన ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల వాలంటీర్లు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అంధుల పాఠశాలో ఉన్నవారికి విద్య గొప్పతనం గురించి తెలియజేసారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్ నాయుడు మాట్లాడుతూ అంధుల పాఠశాలలో ఉన్నవారికి విద్య నైపుణ్యాలు మరియు సామాజిక సామర్థ్యాలను అందించడం ద్వారా వారి స్వతంత్ర జీవితాన్ని గడపడానికి మరియు సమాజంలో చురుగ్గా పాల్గొనడానికి వీలు కల్పిస్తాయి అని తెలియజేశారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల వాలంటీర్లు రాయుడుపాలెంలో వున్న ఉమా మనోవికాస కేంద్రంలో వున్న అంధులకు భోజనం, ఆటల పోటీలు నిర్వహించారని తెలిపారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులను సమాజంలో కీలక పాత్ర పోషించేలా మనోధైర్యాన్ని పెంచి వారికి అవసరమైన మద్దతు మరియు వాతావరణాన్ని అందిస్తాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఉమా మనోవికాస కేంద్రం ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి మరియు ఉమారెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- కవి దిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువ భావజాలాన్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్న మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** కలాన్ని ఆయుధంగా వాడుకొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపిన వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఎన్టీఆర్ కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. నవయుగ కవి చక్రవర్తి జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం కోసం కృషి చేస్తున్న డా. కనకదుర్గ ప్రసాద్ రావు, డా. పాలపర్తి శ్రీధర్,మీసాల లక్ష్మణ్, పొట్లూరి హరికృష్ణ, కె.గురువమ్మలకు కవికోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా 2025 పేరిట ఒక్కొక్కరికి 50 వేల రూపాయల నగదు పురస్కారాలను మంత్రి దుర్గేష్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. పద్మశ్రీ, పద్మభూషణ్ ల కన్నా గుర్రం జాషువా అవార్డులు పొందడం గొప్ప విషయంగా భావించాలన్నారు. అంతకుముందు సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుర్రం జాషువా చిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన విశ్వనరుడు పుస్తకాన్ని,కళా రత్న డా. పాలపర్తి శ్రీధర్ రచించిన ముక్తామణి పద్యశతకం పుస్తకాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. అదేవిధంగా డిసెంబర్ 27, 28 తేదీల్లో జరిగే ప్రపంచ తెలుగు కవుల మహాసభల పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని తన పాండిత్యంతో పరవశింపజేసిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. అలాంటి విశ్వనరుడు పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భావితరాలకు మహాకవి గుర్రం జాషువా గొప్పతనాన్ని తెలపాల్సిన అవసరాన్ని వివరించారు. ఒక ఒరవడిలో కొట్టుకుపోతున్న సాహిత్యాన్ని మలుపుతిప్పి పేదవాడి ఆకలి, అస్పృశ్యత, పేదరికం, కుల వివక్షతపై కలాన్ని చూపించాలన్న వ్యక్తి జాషువా అన్నారు. జాషువా చిన్నతనం, విద్యాభ్యాసంలో ఎదుర్కొన్న సమస్యలను వెల్లడించారు. సుకవి ప్రజల నాలుకలపై జీవిస్తారనడానికి జాషువానే నిదర్శనమన్నారు. జాతికి అందించిన అద్భుత పద్యాలు, నాటకరంగంలో చూపించిన చొరవ గొప్పది అన్నారు. తెలుగు నాటకం బతికి ఉన్నంత కాలం జాషువా పేరు నిలబడి ఉంటుందన్నారు. గుర్రం జాషువా ప్రాతఃస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాషువా రచించిన గబ్బిలం, ఫిరదౌసి, విశ్వనరుడు తదితర సామాజిక చైతన్యాన్ని రగిలించిన కవిత్వాలను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా రచించిన రుక్మిణి కళ్యాణం మొదలుకొని చిదానంద ప్రభాతం, కుశలవోపాఖ్యానం, కోకిల, సంసార సాగరం, గిజిగాడు, అఖండ గౌతమి, స్మశాన వాటిక, ఆంధ్రభోజుడు, కాంది శీకుడు, తెరచాటు, క్రీస్తు చరిత్ర తదితర రచనలను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. గుర్రం జాషువా నడయాడిన శాసనమండలి నుండే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని మంత్రి దుర్గేష్ గుర్తుచేసుకున్నారు. భావితరాలకు గుర్రం జాషువా భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గుర్రం జాషువా హరిశ్చంద్ర నాటకంలో రాసిన అద్భుత పద్యాలు మనసును కదిలిస్తాయన్నారు.ఆయన హృద్యమైన కవితాధోరణికి సలామ్ అన్నారు. మహానుభావుడు గుర్రం జాషువాను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు, ఎన్టీఆర్ కలెక్టర్ జి. లక్ష్మీశ, నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ అధికారులు సుమన్, శ్రీనివాస్, ప్రముఖ రంగ స్థల, సినీ నటుడు మీసాల లక్ష్మణ్, నంది అవార్డు గ్రహీత డా. కనకదుర్గా ప్రసాద్ రావు, పదేళ్లుగా జాషువా కవిత్వాన్ని ప్రజల్లో ఉంచిన కత్తి గురువమ్మ, 45 ఏళుగా తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్న డా. శ్రీధర్, జానపద కళల అకాడమీ మాజీ ఛైర్మన్, సహస్ర కవితా సంకలనం చేసిన పొట్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల శ్రీ ఇనపకోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం ఆధునిక తెలుగు కవి శ్రీ గుర్రం జాషువా గారి 130వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఆనాడుసమాజ అసమానతలు తొలగించడానికి ఆయన చేసిన రచనలు ప్రజలనుఎంతో ప్రభావితం చేసాయని ఆయనకు గుర్తింపుగాఎన్నో ప్రశంసలు బిరుదులు లభించాయని గ్రంథపాలకులు ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులకు తెలియజేసారు.

## మీకోసం కార్యక్రమం - సెప్టెంబర్ 29న జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఆన్‌లైన్ అర్జీలు నమోదు

–meekosam.ap.gov.in / సమాచారం కోసం 1100

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, డివిజన్, మండల స్థాయిల్లో "మీకోసం కార్యక్రమం" (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) సోమవారం, 29 సెప్టెంబర్ 2025న నిర్వహించబడుతుంది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ప్రకటిస్తూ, ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే నమోదు చేసిన అర్జీల స్థితి లేదా సంబంధిత వివరాల కోసం 1100 నంబరుకు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అర్జీ స్వీకరణ కోసం రాతసహాయకులు, రిసెప్షన్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, జిల్లా, మున్సిపల్, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా) పేర్కొన్నారు.

దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, తాగునీటి వంటి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పిజిఆర్ఎస్ (ప్రజా గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) విజయవంతం చేయాలన్నారు. జిల్లా మీకోసం నోడల్ అధికారి & జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాత్రి సమయాల్లో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- పెరవలి ఎస్ఐ ఎం.వెంకటేశ్వరావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో ధార్ గ్యాంగ్ సంచరిస్తుందని కావున పెరవలి మండ లంలోని ప్ర జ ల ం ద ర ూ రా త్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని పెరవలి ఎస్ఐ వెంకటేశ్వరావు సూచిసున్నారు. సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ అర్ధరాత్రుళ్లు తలుపు తడితే తీయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు ఫోన్ చేయాలని సూచించారు.దోపిడీలకు, దాడులకు పాల్పడే మధ్యప్రదేశ్ కు చెందిన ధార్ గ్యాంగ్ తూర్పుగోదావరి జిల్లా పరిసరాల ప్రాంతాల్లో తిరుగుతోందని పోలీసులు మండల ప్రజలను హెచ్చరిస్తున్నారు.ఈ ధార్ గ్యాంగ్ గ్రామాల శివారు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఎస్సై ఎం వెంకటేశ్వరావు వెల్లడించారు. ఎవరైనా ఇళ్లు వదిలి ఉర్లు వెళుతున్న సమయంలో పోలీస్ వారికి తెలియ పరిచిన యెడల నైట్ బీట్ వారిని చెకింగ్ పంపు తామని , లాడ్జిల ఓనర్లు కూడా అనుమానస్పదమైన వారు కనపడతె పోలీస్ వారికి తెలియ పరచాలని ఆయన అన్నారు. గ్యాంగ్ దొంగతనాలు చేసే అవకాశం ఉందని ఎస్సై ఎం వెంకటేశ్వరరావు ప్రజలను అప్రమత్తం చేశారు.

# తిరుమలలో గరుడ సేవలో పాల్గొన్న టిటిడి బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు తిరుమల వేంకటేశ్వర స్వామి వారి గరుడ వాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ బీ ఆర్ నాయుడు, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులందరూ గరుడ వాహనాన్ని భుజాలపై ఎత్తుకుని తిరువీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో లక్షలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మాడ వీధుల్లోని గ్యాలరీలు ఇప్పటికే దాదాపుగా నిండిపోయాయని గరుడ సేవను తిలకించడానికి ఇప్పటికే లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారని తెలిపారు. గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు ఉదయం నుంచి నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. మాడ వీధులకు వెలుపల ఉన్న భక్తులకు కూడా గరుడ వాహన సేవ దర్శనం కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడికి గరుడ వాహన సేవ దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మూల విరాట్టు దర్శనం కోసం కూడా వేలాది మంది భక్తులు క్యూ లైనల్లో వేచి ఉన్నారని చెప్పుకొచ్చారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేసి.. సర్వదర్శనం క్యూ లైన్ గుండానే భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నామని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.

# యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 29వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం. ఎపి.జివోవి.ఇన్. వెబ్‌సైట్‌నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# హిందూ ధర్మానికి ప్రతిరూపం బొమ్మల కొలువు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దసరా సందర్భంగా బొమ్మలు కొలువు నిర్వహించడం ద్వారా హిందూ ధర్మములోని విశేషాలను నేటి తరానికి సజీవంగా చూపించగలిగిన దృశ్య కావ్యమని వేద పండితులు యాతగిరి మద్వేష్ ఆచార్యులు అన్నారు. స్థానిక ప్రగతి కాలేజీ సమీపాన మనోజ్ఞ మనోహర్ స్వగృహంలో ఏర్పాటుచేసిన దసరా బొమ్మల కొలువు ను సందర్శించి ఆ దంపతులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బొమ్మల కొలువు ద్వారా ఆధ్యాత్మిక అనేక విషయాలు ప్రతిభందించే విధంగా పిల్లలకు వివరించేందుకు అద్భుత సాధన అని అన్నారు. మనోహర్ మాట్లాడుతూ పండరీపురం క్షేత్రాన్ని దాని పరిసరాలలో ఉన్న మధ్వమత గురువుల విశేషాలతోపాటు శ్రీ పాండురంగ స్వామి భక్తుల విశేషాలను ప్రతిబింబించే విధంగా విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా శ్రీ టీకాచార్యుల వారి జనన స్థలంతో పాటు శ్రీ సత్య ధ్యాన తీర్థ మూల బృందావన నమూనా లు ఏర్పాటు చేయడం గొప్ప విషయం, దానితో పాటు పండరీపురం నాలుగు మాడల వీధులలోని విశేషాలను వివరించడం తోపాటు అనేక అంశాల ప్రతిబింబించే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాక గ్రామీణ వాతావరణంలో పరిశీలించేందుకు ధాన్యంతో కూడిన ఎడ్ల బండ్ల నమూనాలను కూడా ఏర్పాటు చేశారు. అనేక దేవతామూర్తుల విగ్రహాలను బొమ్మలు కొలువు అమర్చిన విధానం అందరినీ ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం పైన ఏర్పాటు చేయడంతో అందరికీ ఆ దేవదేవుని చూసినంత ఆనందం కలుగుతోంది. ఐదు అంచలు కలిగిన ఈ బొమ్మల కొలువులో పూరి జగన్నాథస్వామి, అనంత పద్మనాభ స్వామి తోపాటు అయోధ్య రాముడు, రుక్మిణి సమేత పాండురంగస్వామి వాళ్ళ విగ్రహాలు చూపురులను ఆకట్టుకుంటుంది. శ్రీ కృష్ణ విగ్రహం ఏర్పాటుతోపాటు కంచి కామాక్షి, వివాహ వధూవరులు, గ్రామీణ ప్రాంత మహిళలు వారి దినచర్యలు ప్రతిబింబించే విధంగా పలు విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక కాన్సెప్ట్‌తో బొమ్మలు నిర్వహించడం మనోజ్ఞ మనోహర్ దంపతులకు అభిలాష.

గత సంవత్సరం ఏడుకొండల వేంకటేశ్వర స్వామివారు ఏర్పాటుచేసి పలువురు దర్శించుకునే విధంగా కృషిచేసిన దంపతులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి ఒక్కరూ ఈ బొమ్మలు కొలువుని దర్శించుకుంటూ వాటిలోనే విశేషాలను తెలుసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఇఓ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ దంపతులు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురంపట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దసరా నవరాత్రుల సందర్భంగా ఆదివారం పిఠాపురం పాదగయ దేవ స్థానం, మహారాణి సత్రంల కార్యనిర్వాహ ణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మ వారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపం డితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్రాత పరీక్ష ఏర్పాట్లు పరిశీలన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జేఎన్టీయూకే కాకినాడలో జరుగనున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్రాత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఏలూరు రేంజ్ ఐజీపీ జీవిజి అశోక్ కుమార్ సూచించారు.ఆదివారం జేఎన్టీయూకేలోని పరీక్షా కేంద్రాలను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎఎస్పీ) పాటిల్ దేవరాజ్ మనీష్‌తో కలిసి పరిశీలించారు. అక్టోబర్ 5న ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి నిర్వహించనున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వ్రాత పరీక్ష నేపథ్యంలో పరీక్షా కేంద్రంగా ఎంపికైన జేఎన్టీయూకేలో ఏర్పాట్లను వీసీ ప్రొఫెసర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రెక్టార్, ఏపీఈఎపి సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈసీఈ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్ష సమయంలో భద్రతా ఏర్పాట్లు కఠినంగా ఉండాలన్నారు. సీసీ కెమెరా వ్యవస్థను సమగ్రంగా అమలు చేయాలని, ఇన్విజిలేటర్లు పూర్తిగా శిక్షణ పొందినవారే ఉండాలన్నారు. పరీక్ష సమయం ముందు మరియు తర్వాత యూనివర్సిటీ ప్రాంగణంలో అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా చూడాలన్నారు. ఆరంభ సమయానికి ముందే అభ్యర్థులు క్రమబద్ధంగా ప్రవేశించే విధంగా గేట్ మేనేజ్‌మెంట్ చేయాలన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎటువంటి కాపీయింగ్ లేదా మాల్ప్రాక్టీస్ చర్యలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్శన సందర్భంగా ఉన్నతాధికారులు, యూనివర్సిటీ సిబ్బందికి తమ పూర్తి సహకారాన్ని అందించామని తెలిపారు. పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని కన్వీనర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు పేర్కొన్నారు.

## వింత వ్యాధి బారిన పడిన సామ్యూల్‌కు కిరాణా 10 వేలు ఆర్థిక సాయమందించిన వాయిలేటి చిట్టిబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని అహ్మదాబాద్ కాలనీకి చెందిన సామ్యూల్ వింత వ్యాధి బారిన పడి ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తూ ఉండడంతో రాజవొమ్మంగి గ్రామానికి చెందిన వాయిలేటి చిట్టిబాబు కుటుంబం రూ 10,000 ఆర్థిక సహాయం, కిరాణా, బియ్యం, పప్పులు, కూరగాయలు ఆదివారం సాయంత్రం అందజేశారు. 15 ఏళ్ల క్రితం కీళ్ల వ్యాధి బారిన పడిన శామ్యూల్ నడవలేకుండా, తన పని తాను చేసుకోలేని పరిస్థితుల్లో మంచానికే పరిమితై ఉన్నాడు. ప్రభుత్వం అందజేసే వికలాంగు పెన్షన్ రూ 6000 మందులకే సరిపోతున్నాయని తల్లిదండ్రులు వృద్ధులు కావడం, అలానే తల్లి పెరాలసిస్ స్ట్రోక్‌తో బాధపడడంతో సామ్యూల్ కుటుంబం నిస్సహాయ స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుంది. ఇటీవల పత్రికల్లో ,ఎలక్ట్రానిక్ మీడియాలో సామ్యూల్ కథనం రావడంతో దాతలు స్పందించి ఎవరికి తోచిన ఆర్థిక సహాయం వారు అందజేస్తున్నారు.. 2007బి 2008 స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో శామ్యూల్ తోచదివిన పదవతరగతి పూర్వ విద్యార్థులు తన స్నేహితుని దీన పరిస్థితిని విని ఆదివారం ఉదయం సామ్యులకురూ 10000ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సామ్యూల్ మాట్లాడుతూ తాను భూమ్మీద కొన్నాళ్లపాటు జీవించడానికి మీరిచ్చే ఆర్థిక సహాయంతో మందులు కొనుక్కొని తాత్కాలిక ఉపశమనం పొందడం జరుగుతుందన్నారు. తనకి వచ్చిన వింత వ్యాధికి ఇండియాలో మందులు లేవని విదేశాలు నుండి మందులు కొనాలంటే ఒక్క నెలకు 8 కోట్ల 50 లక్షలు ఇంజక్షన్ కు ఖర్చు అవుతుందన్నాడు. తన పరిస్థితిని చూసి సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపాడు

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో విశ్వ నరుడు గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. విశ్వనరుడు గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బిఈవిఎల్ నాయుడు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఎన్నో కష్టాలను కన్నీళ్ళను భరించిన కార్యసాధకుడిగా ఎందరో జీవితాలలో వెలుగు నింపిన సాహితీ వేత్త, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని అన్నారు. తెలుగు విభాగాధిపతి టి తేజేశ్వరరావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలలో వెలుగులు నింపిన ఆశాజ్యోతి, విశ్వనరుడిగా ప్రసిద్ధి పొందిన పద్మ విభూషణ్ గుర్రం జాషువా అన్నారు. జాషువా అనగానే ఆయన రచనలైన గబ్బిలం ,కొత్త లోకం, నా కథ, స్వప్న కథ బాపూజీ, నేతాజీ వంటి రచనలు గుర్తుకు వస్తాయని అన్నారు. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థులకు కొత్త లోకం రచన పాఠ్య భాగంగా ఉందని తెలిపారు. విద్యార్థులు జాషువా రచనలు చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.